


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అతితి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 522 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ 14- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/



# దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ పగబట్టింది

## డీలిమిటేషన్ పేరుతో తీవ్ర నష్టం

- ఉత్తరాది రాష్ట్రాలకు బుల్లెట్ ట్రెయిన్స్, మెట్రోలు
- దక్షిణాది వారికి మాత్రం అనుమతులు కూడా లేవు
- డీలిమిటేషన్ పేరుతో దగా చేయాలని చూస్తున్నారు
- దీనిపై స్పందించాల్సింది బీజేపీ ఎంపీలే
- కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి రెస్పాండ్ కావాలి
- ఢిల్లీలో సీఎం రేవంత్‌తో భేటీ అయిన డీఎంకే లీడర్ల బృందం
- చెన్నైలో జరిగే బహిరంగ సభకు రావాలని ఆహ్వానం

కొత్త ఢిల్లీ : దక్షిణాది రాష్ట్రాలపై భారతీయ జనతా పార్టీ పగబట్టింది అని విమర్శలు గుప్పించారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . డీలిమిటేషన్‌తో దక్షిణాదికి తీవ్ర నష్టం జరుగుతోంది అన్నారు. 2లో



## జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ ను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసనలు ..

హైదరాబాద్ :

బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా రేపు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ పిలుపునిచ్చారు.



## తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఏకగ్రీవం..

హైదరాబాద్: తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. 5 స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. 2లో



## హోలీ వేడుకలపై ఆంక్షలు.. పాటించకపోతే కఠిన చర్యలు

హైదరాబాద్ : హోలీ నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. రోడ్లపై వెళ్తోన్న తెలియని వ్యక్తులపై రంగులు చల్లితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెడతాం: హరీశ్ రావు

హైదరాబాద్,: అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రజా స్వామ్యబద్ధంగా పనిచేయాలని, లేకపోతే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెడతామని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను అవమానించలేదన్నారు.




హైదరాబాద్, మార్చి 13: స్కూల్ విద్యార్థులు ఎగిరి గంతేసే వార్త చెప్పింది తెలంగాణ సర్కార్. ఎండలు దంచుతున్న వేళ.. కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 15వ తేదీ నుంచి ఒక్కపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. 2లో

## అన్నదాతల కష్టాలు కనిపించడం లేదా?

### పొలాలకు నీళ్లు ఎందుకివ్వడం లేదు

- కాలువల్లో కావాలసినంతగా నీళ్లున్నాయి
- కోత దశలో పంటలన్నీ ఎండిపోతున్నాయి
- నీళ్ల విషయాన్నికేంద్రంపై నెట్టేస్తున్నారు
- పరిస్థితుల నుంచి తప్పించుకోవాలనుకుంటున్నారు
- సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్ : వేసవి కాలం పూర్తిగా రాకముందే నీళ్లు లేక 10లక్షల ఎకరాల్లో పంటలు ఎండుతున్నా.. ప్రభుత్వానికి అన్నదాతల ఆక్రందనలు వినిపించడం లేదని ప్రశ్నించారు కేంద్ర మంత్రి బండి సంజయ్. కాలువల్లో నీళ్లు ఉన్నా ఎందుకు వదలడం లేదని ఫైర్ అయ్యారు. ప్రభుత్వం నిర్లక్ష్యానికి రైతులు మూల్యం చెల్లించాలా అని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2లో



## పెరియార్‌పై విమర్శలు.. నిర్మలమ్మ వ్యాఖ్యలకు విజయ్ కౌంటర్

హైదరాబాద్ : ప్రముఖ సంఘసంస్కర్త పెరియార్‌పై కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చేసిన విమర్శలను తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విజయ్ తీవ్రంగా ఖండించారు. ఏళ్లు గడిచినా ఆయన పేరు వాడకుండా ఉండలేని విధంగా ప్రజల మనసుల్లో నిలిచిపోయారని కౌంటర్ ఇచ్చారు.

## దక్షిణాది రాష్ట్రాలపై బిజెపి పగ: రేవంత్ రెడ్డి

కొత్త ఢిల్లీ : దక్షిణాది రాష్ట్రాలపై భారతీయ జనతా పార్టీ పగబట్టింది అని విమర్శలు గుప్పించారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . డీలిమిటేషన్‌తో దక్షిణాదికి తీవ్ర నష్టం జరుగుతోంది అన్నారు. ఈ నెల 22వ తేదీన చెన్నైలో ఏర్పాటు చేసిన జేఏసీ సమావేశానికి హాజరుకావాల్సిందిగా సీఎం రేవంత్ కు తమిళనాడు మంత్రి కేఎన్ నెహ్రూ, ఎంపీలు కనిమొళి, రాజాలు ఆహ్వానించారు.. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ ను డిఎంకె బృందం ఆయనను నేడు కలిసింది.. ఈ సందర్భంగా డీలిమిటేషన్ కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు జరిగే నష్టం గురించి నేతలు రేవంత్ కు వివరించారు.. పార్టీలతో సంబంధం లేకుండా డిలిమిటేషన్ వ్యతిరేకంగా అందరూ స్పందించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దీంతో ఏకీభవించిన రేవంత్ ఈ నెల 22న డిఎంకె ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరవుతానని చెప్పారు.

ఈ సందర్భంగా తెలంగాణ సీఎం మాట్లాడుతూ.. డిలిమిటేషన్ ముందుగా స్పందించాల్సింది దక్షిణ భారత దేశం తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులేనని అన్నారు.. అలాగే కేంద్రం చర్యలపై తెలంగాణకు చెందిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించాలి అని డిమాండ్ చేశారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నానని అన్నారు. బిజెపి ఎప్పుడు అధికారంలోకి వచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తుంటుందని రేవంత్ ఫైర్ అయ్యారు.. దేశ జిడిపిలో అత్యధిక షేర్ దక్షిణాది నుంచి వస్తున్నా, నిధులు మాత్రం కేంద్రం నుంచి కేటాయింపులు జరగడం లేదన్నారు.. స్థానిక అవసరాల కోసం ప్రాజెక్ట్ లకు సహాయం చేయకపోగా , కనీసం అనుమతులు కూడా ఇవ్వడం లేదన్నారు.. నార్త్ వాళ్లకు బుల్లెట్ ట్రైన్స్, మెట్రో రైళ్లు ఇస్తారని, దక్షిణాదికి మాత్రం మొండి చేయి చూపుతారని మండిపడ్డారు.

## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెడతాం.. హరీశ్ రావు

హైదరాబాద్,: అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రజా స్వామ్యబద్ధంగా పనిచేయాలని, లేకపోతే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెడతామని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను అవమానించలేదన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ%ో% సభ ప్రతి ఒక్కరిదని%ో% 'మీ' అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం కాదని చెప్పారు. 'మీ ఒక్కరిది' అనే పదం కూడా అన్ పార్లమెంటరీ కాదన్నారు. కాంగ్రెస్ సభ్యులు ఎందుకు నిరసన వ్యక్తం చేశారో%ో% సభను స్పీకర్ ఎందుకు వాయిదా వేశారో అర్థం కావడం లేదని చెప్పారు. స్పీకర్ ను అవమానించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడలేదన్నారు. స్పీకర్ ను కలిశామని, రికార్డులు తీయాలని అడిగామని చెప్పారు. 15 నిమిషాలు అయినా వీడియో రికార్డును స్పీకర్ తెప్పించలేదని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడకుండా బ్లాక్ చేశారని మండిపడ్డారు.

అందరికి సమాన హక్కులు..

మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ%ో% సభలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారని, సభలో అందరూ సమానమే, అందరికీ సమాన హక్కులు ఉంటాయన్నారు. తాము స్పీకర్‌ని అమానించలేదన్నారు. నిన్న రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను డైవర్ట్ చెయ్యడానికి ఇవన్నీ మాట్లాడుతున్నారన్నారు.

## ఒంటిపూట బడులు.. తెలంగాణ విద్యాశాఖ ప్రకటన

హైదరాబాద్: తెలంగాణలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్యంలో ఉన్న అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పనిచేస్తాయని పేర్కొంది. పిల్లలకు 12.30గంటలకు మధ్యాహ్న భోజనం అందించి ఇంటికి పంపనున్నారు.

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల్ని సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ స్పష్టం చేశారు. ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలలు మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. 2024- 25 విద్యా సంవత్సరంలో ఆఖరి రోజైన ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ ఆదేశాలను అన్ని మేనేజ్‌మెంట్లు అమలు చేసేలా పాఠశాల విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్‌లు, జిల్లా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### అన్నదాతల ఆక్రందనలు వినపడటం లేదా:

## రేవంత్ ను ప్రశ్నించిన బండి సంజయ్

హైదరాబాద్ : వేసవి కాలం పూర్తిగా రాకముందే నీళ్లు లేక 10లక్షల ఎకరాల్లో పంటలు ఎండుతున్నా.. ప్రభుత్వానికి అన్నదాతల ఆక్రందనలు వినిపించడం లేదని ప్రశ్నించారు కేంద్ర మంత్రి బండి సంజయ్. కాలువల్లో నీళ్లు ఉన్నా ఎందుకు వదలడం లేదని ఫైర్ అయ్యారు. ప్రభుత్వం నిర్లక్ష్యానికి రైతులు మూల్యం చెల్లించాలా అని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

వేసవి ప్రారంభంలోనే భూగర్భ జలాలు పడిపోతుండడంతో ఇప్పటికే కొన్ని జిల్లాల్లో బోర్ల నుంచి నీరు రాక యాసంగి పంటలు ఎండిపోతున్నాయి. ఎలాగైనా తమ పంటను కాపాడుకునేందుకు కొందరు రైతులు ఎక్కువ లోతుతో బోరు బావులు తవ్విస్తూ నీరు పడక అప్పులపాలు అవుతున్నారు. కోత దశకు వచ్చే




సమయంలో పంటలు ఎండుముఖం పడుతుండటంతో ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో అన్నదాతలు అల్లాడుతున్నాడు. వడ్డీలకు తెచ్చి పంట సాగు చేస్తే తాము ఆర్థికంగా చితికిపోతున్నామని రైతన్నలు కంటిమీద కనుకు లేకుండా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు.

నీటి విడుదల అంశాన్ని సైతం సులువుగా కేంద్ర ప్రభుత్వంపై నెట్టేసి రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ తప్పించుకోవాలని అనుకుంటోందని అన్నారు. కనీసం రైతన్నలకు పంట నష్ట పరిహారం ఇవ్వడం లేదని ఆక్షేపించారు. ఇదేనా కాంగ్రెస్ మార్క్ రైతు సంక్షేమ రాజ్యమని ధ్వజమెత్తారు. రైతు సమస్యలపై వెంటనే అసెంబ్లీలో చర్చించాలని.. కష్టాల్లో ఉన్న రైతంగాన్ని ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా యాసంగి పూర్తయ్యేంత వరకు పంటలకు నీళ్లు వదలాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## పెరియార్‌పై విమర్శలు..నిర్మలమ్మ వ్యాఖ్యలకు విజయ్ కౌంటర్

హైదరాబాద్ : ప్రముఖ సంఘసంస్కర్త పెరియార్‌పై కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చేసిన విమర్శలను తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విజయ్ తీవ్రంగా ఖండించారు. ఏళ్లు గడిచినా ఆయన పేరు వాడకుండా ఉండలేని విధంగా ప్రజల మనసుల్లో నిలిచిపోయారని కౌంటర్ ఇచ్చారు.

తమిళాన్ని అవమానించిన వ్యక్తికి పూలమాలలు వేస్తున్నారంటూ ఈవీకే పెరియార్‌ను పరోక్షంగా ప్రసావిస్తూ రాజ్యసభలో సీతారామన్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆమె వ్యాఖ్యలపై స్పందించిన విజయ్.. సమాజంలో సాంఘిక దురాచారాలు పారదోలడానికి పెరియార్ చేసిన కృషిని కొనియాడారు. "బాల్య వివాహాలను వ్యతిరేకించారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు. కులం పేరిట జరిగిన అకృత్యాలను ఖండించారు. ఇలా మనం ఆయన గురించి చెప్తూపోవచ్చు. సామాజిక న్యాయం కోసం రిజర్వేషన్లు ఉండాలని మనం ఇప్పుడు మాట్లాడుతున్న మాటలను ఆయన వందసంవత్సరాల క్రితమే పిలుపునిచ్చి ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు. పెరియార్ తమిళ భాషను అవమానించినందుకు కేంద్రమంత్రి నిజంగానే బాధపడ్డారా..? మీరు నిజంగా బాధపడి ఉంటే.. త్రిభాషా సూత్రాన్ని మాపై రుద్దడం ఆపేస్తారా..? పెరియార్ గురించి ఎవరైనా అవమానకర వ్యాఖ్యలు చేస్తే.. అవి వివాదాస్పదం అవుతుంటాయి. తమిళనాడు ప్రజల మనసులో ఆయన ఎలా నిలిచి ఉన్నారో, ఆయన్ను ఎలా గౌరవిస్తున్నారో ఈ ఒక్క ఉదాహరణ చాలు" అని విజయ్



అన్నారు.

ఎన్ఈపీ-2020లోని కీలక అంశాలను, ముఖ్యంగా త్రిభాషా సూత్రాన్ని అమలు చేయడానికి నిరాకరించిన కారణంగా కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) కింద అందించాల్సిన రూ.573 కోట్లను నిలిపేసింది. ఎన్ఈపీ మార్గదర్శకాలు అమలు పరిస్తేనే కేంద్రం తన వాటా నిధులు అందిస్తుందని విధాన నిబంధనలు చెబుతున్నాయి. ఇలా కేంద్రం, తమిళనాడు మధ్య వివాదం నడుస్తోన్న వేళ.. నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు విమర్శలు దారితీశాయి.

## జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ ను నిరసిస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసనలు ..

హైదరాబాద్ : బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా రేపు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. 'ఈ రాష్ట్రంలో జరుగుతున్న రాజ్యాంగ హక్కుల హననం గురించి.. అప్రజాస్వామికమైన పోకడల గురించి నిరసన తెలిపేందుకు రచించిన అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చాం. ఇక్కడికి వచ్చి చూస్తే.. ప్రపంచంలోనే అతిపెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారు. ఆ విగ్రహం వద్దకు వెళ్లి కూర్చునేందుకు అవకాశం లేకుండా గేట్లు మూసేశారు. ఆ మహానుభావుడిని సంకెళ్లతో బంధించిన నీచమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. పేరుగొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా.. పేరుకేమో ప్రజాపాలన.. చేసేవన్నీ అప్రజాస్వామిక పనులు అన్నట్లుగా ఉంది' అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాగ్దానాల భంగంపై విమర్శల దాడి చేస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేక జగదీశ్‌రెడ్డిని శాసనసభ నుంచి సస్పెండ్ చేశారని మండిపడ్డారు.

మా గొంతు నొక్కారు..

'అవసరమైతే అన్ని స్పీకర్ చాంబర్‌లో ఒక సమావేశం పెట్టి ప్రతిష్టంభన తొలగించేందుకు ప్రయత్నం చేస్తారు. ఒకవేళ ఏదైనా మాట దొర్లిందని మీరు భావిస్తే మా సభ్యులు హుందాగా ముందుకు వచ్చి విచారం వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. మేం తప్పు చేయలేదు. ఒక్క పొల్లుమాట మాట్లాడలేదు. అయినా సరే.. స్పీకర్‌పై ఉండే గౌరవంతో.. ఆ పదవిపై ఉండే గౌరవంతో మేం అవసరమైతే విచారం వ్యక్తం చేసి.. సభ సజావుగా జరిగేందుకు సహకరిస్తామని స్పీకర్, మంత్రికి చెప్పాం. కానీ, చేయని తప్పుకు మొత్తం సెషన్ అంతా జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. హరీశ్‌రావు రిపీటెడ్‌గా అడుగుతున్నారు. మా పార్టీ తరపున మా వాదన చెప్పనివ్వాలని.. చెప్పేది వినండి అన్నా వినకుండా.. కాంగ్రెస్ పార్టీ సభ్యులు నలుగైదుగురితో మాట్లాడించారు. వారు చెప్పిందే వేదమని.. చెప్పిందే సత్యం అన్నట్లు బుల్డోజ్ ధోరణితో.. నియంతృత్వ పోకడలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయం తీసుకొని మా సభ్యుడి గొంతునొక్కారు' అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

## తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఏకగ్రీవం..



హైదరాబాద్: తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. 5 స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు.


## హెూలీ వేడుకలపై ఆంక్షలు.. పాటించకపోతే కఠిన చర్యలు

హైదరాబాద్ : హెూలీ నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. రోడ్డుపై వెళ్తోన్న తెలియని వ్యక్తులపై రంగులు చల్లితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పబ్లిక్ రోడ్స్, ప్లేసెస్‌లో రంగులు చల్లుతూ ఇతరులకు ఇబ్బంది కలిగించొద్దన్నారు. బైక్స్, ఇతర వాహనాలతో గుంపులుగా తిరగడం నిషేధమని తెలిపారు. ఈరోజు సాయంత్రం 6 గంటల నుంచి ఎల్లుండి ఉదయం 6 వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉండనుంది.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

రూ. 600 పెరిగిన 99.9 శాతం స్వచ్ఛత గల పసిడి ధర

ఇరవై రోజుల తర్వాత మళ్లీ రూ. 89,450కి చేరిన బంగారం ధరవెండి కిలో ధర రూ.1,000 పెరుగుదల



బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో పది గ్రాముల 99.9 శాతం స్వచ్ఛమైన పసిడి ధర రూ.600 పెరిగి రూ.89,450 పలికింది. గత నెల 20వ తేదీన ఇదే స్థాయిలో ఉన్న పసిడి ధర ఈ రోజు మళ్లీ అదే స్థాయికి చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ పెరిగిన కారణంగా ధరలు పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.వెండి ధర కూడా పెరుగుతోంది. కిలో వెండి సుమారు రూ.1,000 పెరిగింది. గత సెషన్‌లో రూ. 1,00,200గా ఉన్న వెండి ధర ఈరోజు రూ. 1,01,200కి చేరుకుంది.అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సు 2,946 డాలర్లకు చేరుకుంది. అమెరికాలో అంచనాలకు మించి ద్రవ్యోల్బణం నమోదయింది. దీంతో ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశముంది. ఈ కారణంతో పెట్టుబడిదారులు బంగారం వైపు చూస్తున్నారు.

# పైప్ లైన్ లీకేజ్.. తాగునీరు కలుషితం





అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ ఫైప్ లైన్ లీకేజి అవుతుంది. దీంతో తాగునీరు కలుషితం అవుతుందని ప్రజలు వాపోతున్నారు. పైపులైన్ లీకేజీతో తాగునీరంతా వృథాగా పోతుందని పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పైపులైనుకు మరమ్మతులు చేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

# మార్చి 15 నుండి ఒటి పూట బడులు నిర్వహించాలి

## -విద్యాశాఖ నిబంధనలు పాటించని యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలి

## -తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరకొప్పురామారావు డిమాండ్



అక్షర విజేత ఖమ్మం:

మార్చి నెల 15వ తారీకు నుండి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్ లో ఒంటిపూట బడులు క్రమం తప్పకుండా నడపాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ పోర%శీ% జిల్లా అధ్యక్షులు కొరకోప్పు రామారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ , రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలను ప్రతి ప్రైవేటు స్కూల్ కచ్చితంగా పాటించాలని, ఈ నెల 15 నుండి ఒ%శీ%టి పూట బడులు నిర్వహించాలని అన్నారు. విద్యాశాఖ నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూల్స్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండల ,జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యాశాఖ నిబంధనలను కచ్చితంగా అమలు పరచాలని ,ఆదిశ గా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు.గత సంవత్సరం కంటే,ఈ సంవత్సరం తీవ్రమైన ఎండలు ఉన్న దృష్ట్యా ,స్కూల్ విద్యార్థులు ఎండ తీవ్రతలను తట్టుకునే విధంగా ఆయా స్కూల్ ల్లో మంచినీరు ఏర్పాటు, చిన్నపిల్లలకు వడ దెబ్బలు తగలకుండా ఓ ఆర్ ఎస్ ద్రావణం ఏర్పాట్లు యాజమాన్యాలు ఏర్పాటు చేయాలని వారిని కోరారు. జిల్లాల్లో కొంతమంది విద్యాశాఖ అధికారులు స్కూల్ యాజమాన్యాలతో కుమ్మక్కై పరీక్షల్లో మాస్ కాపీయింగ్ కు సహకరిస్తున్నారని, అట్టి విద్యాశాఖ అధికారులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ

అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరావు, నాగరాజు ఎస్ చౌదరి ,సురేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కండల వీరునికి ఘన సన్మానం




అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని నాయకపూగూడ గ్రామానికి చెందిన గుండం లక్ష్మణ్ తిర్యానీ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీలలో ప్రథమ స్థానాన్ని సాధించినందుకు నాయకపూగూడ గ్రామానికి చెందిన యువత ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా బాడీ బిల్డింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ పథకాలు సాధిస్తూ మండలం తో పాటు గ్రామానికి మంచి పేరు తీసుకు వస్తున్న గుండం లక్ష్మణ్ తమ గ్రామంలో జన్మించినందుకు గర్వపడుతున్నామని పేర్కొన్నారు. యువతకు లక్ష్మణ్ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు జై నేని చంద్రశేఖర్ (చిట్టి ),దురిశెట్టి సతీష్, చండి శేఖర్, పంది శ్రీనివాస్, గుండం శశి, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జే ఐ హెచ్ ఖిల్లా విభాగం ఆధ్వర్యంలో ఇంటింటికి రంజాన్ కిట్స్ పంపిణీ

అక్షర విజేత ఖమ్మం :



జమాఅతె ఇస్లామీ హింద్ ( జే ఐ హెచ్ ) ఖిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం నగరంలో 100 మంది పేదల ఇంటింటికి వెళ్లి బియ్యం, నునే , పప్పులు ఇతర నిత్య అవసర వస్తువుల ను( రంజాన్ కిట్స్) అందజేశారు ఈ సందర్భంగా ఖిల్లా అధ్యక్షులు అబ్దుల్ మలిక్ మాట్లాడుతూ పేద వర్గాలు కూడా సంతోషంగా రంజాన్ పర్వ దినోత్సవం జరుపుకునేలా ఈ కిట్స్ లను వితరణ చేసామని అన్నారు. ధనవంతులు నిబద్ధతతో పేదలకు దానం చేయాలని ఇస్లాం ఆదేశం అని తెలిపారు . మానవాళి చివరి ప్రవక్త ముహమ్మద్ ( స ) ప్రవచనాలు స్పష్టం చేస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ధనవంతులు జకాత్ , ఫిత్ర చెల్లించాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ నెలలో ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. జమాఅతె ఇస్లామీ హింద్ సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్,ఫయాజ్,అబ్దుల్ రాపె,షేక్ ఇలియాస్, మొయినుద్దీన్, అబ్దుల్ రజాక్,ఇంతియాజ్,గౌస్, నిహాల్ అహ్మద్ బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి రంజాన్ కిట్స్ పంపిణీ చేశారు.

# టేకుమట్ల ప్రభుత్వ పాఠశాలలో మహిళా విద్యార్థుల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన జిల్లా షీ టీం ఎస్సై నీలిమ





## -జిల్లా ఎస్పి శ్రీ. కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈరోజు సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి టేకుమట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల నందు జిల్లా షీ టీం అధ్వర్యంలో విద్యార్థుల భద్రత, మహిళా భద్రత, చట్టాల అమలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

ఈ సందర్బంగా షీ టీం ఎస్సై నీలిమ మాట్లాడుతూ మహిళల, విద్యార్థుల రక్షణకు జిల్లా పోలీసు శాఖ కృషి చేసున్నది, ఎస్పి ఆదేశాల షీ టీం అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల రక్షణకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యార్థులు మంచి అలవాట్లు కలిగి ఉండాలని, గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని అన్నారు. పూర్వకాలం నుండి సమాజంలో స్త్రీ కి ప్రత్యేక స్థానం ఉన్నది, మనకు జన్మని ఇచ్చినది ఒక స్త్రీ అనే విషయాన్ని గుర్తుంచుకుని స్త్రీ కి ప్రాముఖ్యత ఇవ్వాలని, గౌరవించాలని అన్నారు. మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళా, విద్యార్థుల భద్రతలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి అన్నారు. తోటి విద్యార్థులతో మంచిగా ప్రవర్తించాలి, కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు గురువులకు సొంత గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఆదర్శంగా ఉండాలి. ఇంటర్నెట్ ద్వారా మంచిని నేర్చుకోవాలి కానీ సోషల్ మీడియా, ఇంటర్నెట్ కు బానిసలు కావద్దు అని విజ్ఞప్తి చేశారు. ఆన్లైన్ పేయింగ్ గేమ్స్ అడవద్దు, సైబర్ మోసాల బారిన పడకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పిల్లలపై ఉన్నది అన్నారు.వేధింపులపై నిర్భయంగా పిర్యాదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ సలహా బేగం, రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రహిముద్దీన్, కానిస్టేబుల్ రవి హోమ్ గార్డ్ మజీద్, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి, గురులింగం, కృష్ణ నాగార్జున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

## -ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి




సూర్యాపేట రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయడంలో గత ప్రభుత్వ వైఖరినే ఈ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను కల్నల్ సంతోష్ బాబు విగ్రహం దగ్గర దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏడాది విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరుగుతుందన్నారు. గడిచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని అభివృద్ధి పరుస్తాం సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన మాటను అధికారంలోకి వచ్చి15 నెలలు అవుతున్న అమలు చేయడం లేదన్నారు. పెండింగ్స్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ వేలాది కోట్ల రూపాయలు ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఒకవైపు కళాశాల యాజమాన్యాలు ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్నారని వారు పేర్కొన్నారు. గురుకులాలు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు అద్దె భవనాలల్లో కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిధులను పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ నియమించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేడని స్వయానా ముఖ్యమంత్రి ఆ బాధ్యత నిర్వర్తిస్తున్నప్పటికీ విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. విద్యారంగాన్ని విద్యార్థులను విస్మరించిన గత ప్రభుత్వాలు అధికారాన్ని కోల్పోయాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, దీపక్,నాని, వీరబాబు, అజయ్ గోపి, మేఘన నవ్య జ్యోతి కావ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ను సన్మానించిన డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి









సమాజ సేవలో చల్లా లక్ష్మీకాంత్ సేవలు అభినందనీయమని ఉండ్రుగొండ గిరి దుర్గం డెవలప్మెంట్ చైర్మన్,ప్రముఖ వైద్యులు డాక్టర్.ఊర రామ మూర్తి యాదవ్ తెలిపారు చల్లా లక్ష్మీకాంత్ సూర్యాపేట ఆర్య వైశ్య మహా సభ కోశాధికారిగా నియామకం ఐనా సందర్భంగా మిత్ర బృందం ఆద్వర్యంలో గురువారం ఆయన కార్యాలయంలో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్లా లక్ష్మీకాంత్ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా నియామకం ఆ పదవి కే వన్నె తెస్తారని తెలిపారు. చిన్నతనం నుండి స్వయంకృషితో ఎదిగి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. పేద ప్రజలకు నిత్యవసర సరుకులు,అన్నదానాలు నిర్వహించడం తోపాటు ఎంతోమంది పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం అందించారని కొనియాడారు. రాజకీయంగా అన్ని పార్టీలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నాడని తెలిపారు. ముందు ముందు ఇంకెన్నో పదవులు అలంకరించి పేద ప్రజలకు సేవలు అందించాలని కొనియాడారు. రాజకీయాల్లో కూడా ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలిపారు.జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా నియమించడము లో సరి ఐన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్ గౌడ్, నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా టీడీపీ ఆఫీసు నందు పేద ప్రజలకు నిత్యం అన్నదాన కార్యక్రమం

అక్షర విజేత ఖమ్మం:



స్థానిక ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు గత 40 రోజుల నుండి పేద ప్రజలకు నిత్యం అన్నదాన కార్యక్రమం ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో సుమారు రోజుకి 150 నుంచి 200 మందికి నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా కేతినేని హరీష్ చంద్ర తెలియజేసినారు. నిత్యం అన్నదానం చేయడం పేద ప్రజలకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో భాగంగా ఖమ్మం జిల్లా సెంటర్లోని ఇలా అన్నదానం చేయడం తన కర్తవ్యం అని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తాలూరి నారాయణరావు చల్లగొండ్ల నా రమేష్,కొలికొండ మురళి, సంపత్ కుమార్, చింత నిప్పు నాగేశ్వరరావు నరసింహారావు చావా నరేందర్, బాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు






# అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఖమ్మం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి












## -ఖమ్మం రైల్వే స్టేషన్ రూ.25.41 కోట్ల వ్యయంతో నిధులు మంజూరు

**అక్షర విజేత ఖమ్మం :**

రైలు వినియోగదారులకు సౌకర్యం మరియు సౌలభ్యం అందించడానికి శర వేగంగా కొనసాగుతున్న పనులు

భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధిచేయబడుతున్నాయి. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులను ఈ జాబితాలో చేర్చారు. వాటితో పాటుగా జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మినళ్లలో రద్దీని తగ్గించడానికి చర్లపల్లి స్టేషన్ సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది మరియు నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ టెర్మినల్‌గా అవతరించింది.

రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.

### ఖమ్మం రైల్వే స్టేషన్ గురించి సంక్షిప్త సమాచారం:

భారతదేశం అంతటా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లలో ఖమ్మం రైల్వే స్టేషన్ ఒకటి. తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో ఉన్న ఈ రైల్వే స్టేషన్ 19వ శతాబ్దం నాటి గొప్ప చరిత్రతో నిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే (ఎన్.జి.ఎస్.ఆర్) ప్రాజెక్టులో భాగంగా స్థాపించబడి హైదరాబాద్‌ను విజయవాడతో అనుసంధానిస్తుంది. బ్రిటిష్ కాలంలో, సమీపంలోని గనుల నుండి బొగ్గు, సున్నపురాయి మరియు ఇతర ఖనిజాలను రవాణా చేయడంలో ఈ స్టేషన్ కీలక పాత్ర పోషించింది. స్వాతంత్ర్యం తర్వాత, నూతన రైళ్లను ప్రవేశపెట్టడంతో స్టేషన్ ప్రాముఖ్యత పెరుగుతూనే ఉంది.

ఖమ్మం రైల్వే స్టేషన్ ఢిల్లీ - చెన్నై మరియు హైదరాబాద్ - విజయవాడ రైల్వే లైన్ల కూడలిలో వ్యూహాత్మకంగా ఉండి ఉత్తర మరియు దక్షిణ భారతదేశం మధ్య ప్రయాణించే రైళ్లకు కీలక పాత్రను పోషిస్తుంది. ఈ స్టేషన్ సమీపంలోనున్న సింగరేణి కాలరీలు ఉండడము వలన బొగ్గుకు ప్రధాన రవాణా కేంద్రంగా పనిచేస్తూ సిమెంట్, ఉక్కు మరియు కాగితపు పరిశ్రమలు వంటి అనేక పరిశ్రమలతో స్థానిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది. ప్రస్తుతం ఖమ్మం రైల్వే స్టేషన్ దాదాపు రూ. 25.41 కోట్ల అంచనా వ్యయంతో ఎయిర్ కండిషన్డ్ వేచియుండు గదులు , ఎస్కలేటర్లు మరియు మెరుగైన ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి చెందుతోంది. నాన్-సబర్బన్ గ్రేడ్-3 (ఎన్.ఎస్.జి-3)గా వర్గీకరించబడిన ఖమ్మం రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది. కాజీపేటువిజయవాడ సెక్షన్‌లో నున్న ఈ స్టేషన్ రూ 29.64 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 12,988 మంది ప్రయాణీకుల రాకపోకలతో ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది. ఖమ్మం స్టేషన్‌లో దాదాపు 83 రైళ్లు ఆగుతాయి.ఈ స్టేషన్ ముఖ్యమైన సూపర్‌ఫాస్ట్ రైళ్లకు న్యూఢిల్లీ, హౌరా, చెన్నై, విజయవాడ, విశాఖపట్నం, సికింద్రాబాద్ మరియు తిరుపతి వంటి అనేక గమ్యస్థానాలకు స్టాప్‌లను కలిగి ఉంది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన పనులు స్టేషన్ భవనం ముఖద్వారం అభివృద్ధి. ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు.ప్రయాణీకుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు 2 లిఫ్టులు %ు% 2 ఎస్కలేటర్ల ఏర్పాటు. ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు.ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు.ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం.వెయిటింగ్ హాల్ అభివృద్ధి. స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల.స్టేషన్ ప్రాంతాలలో కళలు మరియు సంస్కృతి చిత్రీకరణ. ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి.ఇప్పటివరకు మొత్తం 45 శాతం పైగా పనులు పూర్తయ్యాయి.అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి మరియు రాబోయే కొన్ని నెలలలో పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు జరుగుతున్న పనులు 12 మీటర్ల వెడల్పు గల గ్యాంగ్‌వే తయారీ, నిర్మాణం %ు% షీటింగ్ పూర్తి. జనరల్ వెయిటింగ్ హాల్ పని పూర్తి. రిటైరింగ్ గదులు ఫాల్స్ సీలింగ్ ఫ్లోరింగ్ పూర్తి. తాత్కాలిక బుకింగ్ ఆఫీస్ పని పూర్తి. ప్లాట్ ఫారం-1 %ు% ప్లాట్ ఫారం-2 పై 7 స్పాన్లలో సి.ఓ.పి-15 స్పాన్ల కోసం స్తంభాలు %ు% పర్లిన్ల నిర్మాణం పూర్తి .12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) ర్యాంప్‌ల తయారీ మరియు నిర్మాణం పురోగతిలో ఉంది. లిఫ్ట్‌లు మరియు ఎస్కలేటర్‌లకు ఫౌండేషన్ పనులు %ు% తయారీ పురోగతిలో ఉన్నాయి. ఏ.సి లాంజ్ కోసం గోడల ప్లాస్టరింగ్ పనులు మరియు సి.ఓ.పిల గట్టర్ ఫిక్సింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి.

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**అక్షర విజేత ఖమ్మం :**



హోలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఒకటిగా కలిసి జరుపుకునే హోలీ పండుగలో ఆనందం, ఉత్సాహం వెల్లివిరుస్తుందని నామ పేర్కొన్నారు. ఐక్యత, సామరస్యం, పరస్పర అభిమానానికి హోలీ ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ సందర్భంగా పర్యావరణానికి హానికరమైన కెమికల్ రంగులను ఉపయోగించకుండా సహజమైన రంగులతో హోలీ జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని, ఆకాంక్షిస్తూ మరోసారి హోలీ పండుగ శుభాకాంక్షలు నామ తెలిపారు.

## మిడ్జిల్ మండలం నూతన ఎంఈఓ గా వెంకటయ్య

**అక్షర విజేత: మిడ్జిల్:**



మిడ్జిల్ మండలం నూతన ఎంఈఓ గా వెంకటయ్య అదనపు బాధ్యతలు స్వీకరించినాడు. కాగా గతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వస్పూల లో ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహించినారు. మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టినందుకు ప్రజా సేవకుడు కొప్పుల మధు జిల్లా సమతా సైనిక్ దళ్ అధ్యక్షులు కోడిగంటి నందం ఉపాధ్యక్షులు మంగ నూరి రాము మిడ్జిల్ మండల అధ్యక్షులు శాలువాతో సన్మానించినారు.

## శ్రీ వేద స్కూల్లో హోలీ సంబరాలు..



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి**

శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో గురువారం ముందస్తుగా హోలీ సంబరాలు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు జాజిరి ఆటలు ఆడి హోలీ సంబరాల్లో రంగురంగుల కలర్లు చల్లుకొని నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాల గురించి వివరించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి చేయూతనిచ్చిన కాంగ్రెస్ పార్టీ.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం మండలం తులేకాలాన్ (పెత్తుల) గ్రామ నిరుపేద కుటుంబం అయిన బత్తుల్ల జయమ్మ అనారోగ్యంతో మరణించిన సందర్భంగా వారి కుటుంబానికీ అండగా నిలుస్తూ తులేకాలాన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఆర్థిక సాయం 5వేల రూపాయలు, 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అన్ని వెళ్లాలా అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది అని ధైర్యాని ఇవ్వడం జరిగింది. అదే విదంగా గతంలో కూడా గ్రామంలో రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు ఇదే విదంగా సహకారాలు అందించడం జరిగింది. భవిష్యత్తులో కూడా పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, గ్రామ సీనియర్ నాయకులు సత్తు శశాంక్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎన్ఎస్యుఐ కార్యదర్శి బోడ విజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల్ల శ్రీనివాస్, చంద్రశేఖర్, జంగయ్య, జయమ్మ భర్త బత్తుల్ల సత్తయ్య, కుమారులు మల్లేష్, యాదయ్య, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కేంద్రం మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు

**-మద్యం తాగి వాహనాలు నడపవద్దు**

**-ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**

**-ట్రాఫిక్ ఎస్సై సాయిరాం**




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని అదేవిధంగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయి రాం అన్నారు. సూర్యాపేటలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ...ఈరోజు త్రిబుల్ రైడింగ్ చేస్తున్న 12 మంది వాహన చోదకులకు జరీమన విధించడం జరిగిందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఐదుగురుకు, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న ఆరుగురికి జరిమానా విధించడం జరిగిందని చెప్పారు. ప్రమాదాల నివారణ కోసమే పోలీసులు పని చేస్తున్నారని, వాహనదారులు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించవద్దని అన్నారు. సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు, సురక్షితమైన డ్రైవింగ్ గురించి తగు జాగ్రత్తలు తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు

# ఆవిర్భావ సభ విజయవంతం చేయండి

**-జనసేన గోపాలపురం నియోజకవర్గం ఇన్చార్జి. డి సువర్ణ రాజు**

**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి:జనసేన ఆవిర్భావ దినోత్సవానికి గోపాలపురం నియోజకవర్గం 8 ప్రత్యేక బస్సులతో పాటు పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరిగే ప్లీనరీ సమావేశానికి వెళుతున్నట్టు గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు పేర్కొన్నారు దేవరపల్లిలో జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గంలో నాలుగు మండలాలైన గోపాలపురం దేవరపల్లి నల్లజర్ల ద్వారకాతిరుమల మండలాల నుండి భారీ స్థాయిలో పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తరలి వెళ్తున్నట్టు తెలిపారు ఎప్పటికీ నియోజకవర్గంలో నాలుగు మండలాలలో జనసేన పార్టీ సమన్వయ కమిటీ సమావేశం మండల అధ్యక్షులు తో ఏర్పాటు చేసి చర్చించినట్లు తెలిపారు 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలో జనసేన పార్టీ అడుగుపెడుతున్న సందర్భంగా చిత్రాడ లో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుగుతున్నట్లు తెలిపారు జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ విధి విధానాలు పార్టీ భవిష్యత్తులో చేపట్టి పోవు కార్యక్రమాలు వివరిస్తారని తెలిపారు ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు దాసరి శేషారావు కంబాల సత్తిబాబు వెంకటేశ్వరరావు సంభ శ్రీనివాస్ సిద్ధ దేవరపల్లి:జనసేన ఆవిర్భావ దినోత్సవానికి గోపాలపురం నియోజకవర్గం 8 ప్రత్యేక బస్సులతో పాటు పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరిగే ప్లీనరీ సమావేశానికి వెళుతున్నట్టు గోపాలపురం నియోజకవర్గం



జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు పేర్కొన్నారు దేవరపల్లిలో బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గంలో నాలుగు మండలాలైన గోపాలపురం దేవరపల్లి నల్లజర్ల ద్వారకాతిరుమల మండలాల నుండి అధిక సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు దాసరి శేషారావు, కంబాల సత్తిబాబు, వెంకటేశ్వరరావు, సాంబ శ్రీనివాస్, సిద్ధా తాతబ్బాయి, నాయుడు దుర్గాప్రసాద్, జాజ మొగ్గల శ్రీనివాస్, ఆకుల నాని, నరసింహ మూర్తి, కవల సీతారత్న సూర్యకుమారి జనసేన నేతలు వీర మహిళలు పాల్గొన్నారు

## ప్రైవేటు పాఠశాలలో హెూలీ సంబరాలు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండల కేంద్రంలోని ఎస్ జి ఆర్ పాఠశాలలో గురువారం ముందస్తు హెూలీ వేడుకలు నిర్వహించారు ప్రధానోపాధ్యాయుడు అనిల్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## దేవరకొండ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు...



**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

దేవరకొండ పట్టణంలో ఘనంగా జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మరుగునపడిన తెలంగాణ సంస్కృతిని విశ్వ వ్యాప్తం చేసి జాగృతితో జన చైతన్య కెరటమై ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమ జ్వాల అని అన్నారు.మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలి అని అన్నారు.అనంతరం మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,మకాం చంద్రమౌళి,జనిబాబా,ఇలియాస్ పటేల్, హరితసేన దేవరకొండ మండల,పట్టణ అధ్యక్షులు మైనంపల్లి ప్రవీణ్, ఎస్.కె.జామిర్ బాబా,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాబా, గందురి లక్ష్మణ్,పగిడిమర్రి సతీష్,పులిజాల జానీ, గుండాల వెంకట్, కోర్ర రాజేష్, జర్పుల సీతారాం,ఉమ్మయ్య, శివ, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



## ఏడుకొండలవాడికి ఇత్తడి ధోతి ఖడ్గం సమర్పణ



**అక్షర విజేత నర్సింహులపేట**

మండల కేంద్రంలోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి, భగవంతుడిపై తమకు ఉన్న అసంచలమైన భక్తి విశ్వాసాన్ని చాటుతూ నర్సింహులపేట గ్రామ వాస్తవ్యులు జినుగ సుభద్ర శంకర్ రెడ్డి, మరియు దంతాలపల్లి మండలం రేపోని గ్రామానికి చెందిన తాళ్ల సైదమ్మ సోమిరెడ్డి దంపతులు,సుమారు మూడు లక్షల విలువైన ఇనుప స్వాగత తోరణం ఏర్పాటుచేసి.... మరియు ఇత్తడి ధోతి, ఖడ్గం స్వామివారికి సమర్పించి, స్వామివారి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రధాన అర్చకులు నందనాచార్యులకు, జూనియర్ అసిస్టెంట్ మార్కశేఖర్ కు అప్పగించారు, ఈ కార్యక్రమంలో దాతల యొక్క బంధు వర్గం ఆలయ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు

# 4 వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నిరసన దీక్షలు






### -మాదిగల జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చట్ట బద్ధత చేయాలి :

### -ఎంఎస్పి జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును జనాభా ధమాషా ప్రకారం అసెంబ్లీలో వర్గీకరణకు బిల్లుకు 11 శాతం చట్టబద్ధత చేశాకే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపట్టాలని ములుగు కలెక్టరేట్ ఆవరణలో 4వ రోజు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోతి కార్తీక్ మాదిగ అధ్యక్షతన నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత ఇరుగుపైడి మాదిగ, ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యామ్ బాబు మాదిగ లు ముఖ్య అతిథులు గా హాజరై నాలుగవ రోజు నిరసన దీక్షను ఉద్దేశించి మాట్లాడాతూ, తెలంగాణలో మాదిగల మాదిగ ఉప కులాల సామాజిక కుల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటాలు చేయడం జరుగుతుందని, అందులో భాగమే ఎస్సీ వర్గీకరణ పోరాటమని అన్నారు. ఆగస్టు1వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేసి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి పూర్తి స్థాయిలో అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల మాదిగ ఉపకులాలు ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడం వల్ల కేవలం మాలలకే న్యాయం జరుగు తుందని మాదిగ, మాదిగ ఉప కులాలకు అన్యాయం జరుగు తుందన్నారు. మాలలకు తలొగ్గి సుప్రీంకోర్టు తీర్పును నీరు కార్చడం వల్ల మాదిగలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. కమిటీల, కమిషన్ల పేర్లతో వర్గీకరణ బిల్లును కాలయాపన చేయడం సరి కాదని అన్నారు. నిండు అసెంబ్లీలో సుప్రీంకోర్టు తీర్పు కట్టుబడి ఉద్యోగ నియామకాలు చేపడతామని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి నేడు ఆచరణలో అమలు చేయకపోవడం విడ్డూరమని అన్నారు. రాష్ట్రంలో జరగబోయే ఉద్యోగ నియామకాలను ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత చేసిన తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 అదేవిధంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తదితర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభ సమావేశాల్లో తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంల తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సంఘం నాయకులు కొగిల మహేష్ సంఘీభావం తెలిపారు ఈ నిరసన దీక్షలో ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ కవఎంఎస్పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్,ఎమ్మార్పీఎస్ మలుగు జిల్లా నాయకులు రొంటాల బిక్షపతి ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రశాంత్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొచ్చు అరవింద్ మాదిగ , ఎమ్మార్పీఎస్ ములుగు మండల నాయకులు కొడారి కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు మండల నాయకులు, జేరిపోతుల రామచందర్ మాదిగ, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కలిసి పోరాడాలి ఐ హెచ్ ఆర్ సి సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్





**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

నూతనంగా ములుగు జిల్లాలో నియామకమైన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ( ఐ హెచ్ ఆర్ సి) కమిటీ సభ్యులు ప్రజల సమస్యలపై కలిసి పోరాడాలని సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ అన్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న కమిటీ సభ్యులతో కలిసి గురువారం జిల్లా కేంద్రంలో ఎస్పీ డాక్టర్ శబరిష్ ను మర్యాదపూర్వ కంగా కలిశారు. కమిషన్ చేపట్టబోయే పనుల వివరాలను ఎస్పీకి తెలియజేశారు. నిబంధనలకు లోబడి ఉండాలని ఎస్పి అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులకు సూచించారు. అనంతరం సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వెంకన్నతో పాటు కమిటీ సభ్యులకు ఐడి కార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి చిన్న సమస్య వచ్చినా వెంటనే రాష్ట్ర కమిటీకి సౌత్ ఇండియా కమిటీకి తెలియజేయాలని, బాధితుల తరఫున సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. న్యాయపరమైన సలహాల కోసం రాష్ట్ర కమిటీ లో ఉన్న లీగల్ సర్వీస్ సభ్యులకు జిల్లా కమిటీ లోని న్యాయవాదిని సంప్రదించి అనంతరమే ముందడుగు వేయాలన్నారు. సాధ్యమైనంత వరకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు భూక్య సునీల్, జిల్లా కార్యదర్శులు, కుదురుపాక రాజేష్, బానోతు జవహర్ లాల్, సహాయ కార్యదర్శి, కెత్తే ,ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు, కంచర్ల రాజు, జానుపట్ల జయరాజ్, కో కన్వీనర్, రుద్రబోయిన మల్లేష్ గౌడ్, ఆర్గనైజర్ సెక్రెటరీ, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భజన వలన భూగర్భ జల వనరుల పెంపునకు చర్యలు తీసుకోవాలి





### -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

భూగర్భ జలవనరులను పెంచడానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్వినందులాల్ పవర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో భూగర్భ జల కేంద్ర బోర్డు మీరు పారుదల వనరులు నదుల అభివృద్ధి గంగాపూర్ జీవన విభాగం జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భూగర్భ జల అభివృద్ధి, నిర్వహణ విధానాలపై టియర్-?? శిక్షణా టీఎలకు, టీసీలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. భూగర్భ జల కేంద్ర బోర్డు, ప్రాంతీయ సంచాలకులు జి కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలవనరులను పెంచడానికి వాన నీటిని సంరక్షించడానికి ఇంకుడుగుంటలు, చెక్ డ్యాములు, రీఛార్జి స్టక్చర్స్ కట్టాలని, నరేగా కింద వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్లు, సోపీట్లు, ఇంకుడు గుంటలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో కృష్ణ, మూసీ నదుల ప్రవాహాలు ఉన్నప్పటికీ అలాగే ఎస్ ఎస్ పి, ఎస్ ఆర్ ఎస్ పి ల ద్వారా సాగునీరు, త్రాగునీరు లభ్యత ఉన్న గాని గ్రౌండ్ వాటర్ చాలా మండలాలలో తగ్గిపోతుందని కలెక్టర్ ఆన్నారు. కృత్రిమ వనరుల ద్వారా వచ్చిన నీటిని వోడిసిపట్టి భూగర్భ జలాలు పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని హుజూర్నగర్ నియోజకవర్గ ంలోని కొన్ని మండలాలలో భూపోలలో మార్పులు,బండల వల్ల నీరు భూమిలో ఇంకడండం లేదని, అలాంటి చోట ప్రత్యేక చొరవ చూపి రీచార్జి స్ట్రక్చర్స్ కట్టాలని, వీలైన చోట్ల చెక్ డ్యాములు నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. టీసీలు ,టి ఏ లు ప్రత్యేక శ్రద్ధ చూపి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహనపరిచి, వాన నీటిని, అలాగే వృధాగా పోతున్న నీటిని వోడిసిపట్టడానికి ఇంకుడు గుంటలు, బోర్ల దగ్గర రీఛార్జ్ స్ట్రక్చర్లు, కట్టుకోనే విధంగా అవగాహనపరిచి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూగర్భ జల సంరక్షణ నిర్వహణ యొక్క ప్రాముఖ్యత ను తెలియజేస్తూ సూర్యాపేట జిల్లాలో సిజిడబ్ల్యూబి(సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు) ద్వారా పూర్తి చేయబడిన మ్యాపింగ్ పనులను కలెక్టర్ ప్రసంశించారు. ఫీల్డ్ అధికారులంతా సమగ్ర నీటి నిర్వహణ కార్యక్రమంలో పూర్తిగా పాల్గొనాలని కలెక్టర్ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ వాల్టా చట్టాన్ని అందరూ అమలు పరచాలని అధికారులకు సూచించారు. మానవాళికి నీరు, గాలి చాలా ముఖ్యమని న్యూ లేఔట్లలో వాటర్ ను అమలుపరచాలని 10 శాతం గ్రీనరీ, సోఫిట్స్ లేకుండా అనుమతులు ఇవ్వవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. నూతనంగా కట్టే ఇళ్లకు సోఫిట్స్ లేకుండా కూడా అనుమతులు ఇవ్వవద్దని అదనపు కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. భావితరాలకు మంచి నీరు, గాలి అందాలన్న ఇప్పటినుండి వాన నీటిని ఒడిసిపట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం సీనియర్ సైంటిస్టులు డాక్టర్ ఎస్ ఎస్ విటల్, టి రాజబాబు సూర్యాపేట జిల్లా ఆక్విఫర్ మ్యాపింగ్ మరియు నిర్వహణ ప్రణాళికలు, కృత్రిమ రీఛార్జ్ సాంకేతికలు, నీటి సంరక్షణ అనే అంశాలపై సాంకేతిక ప్రదర్శనలు ద్వారా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వివి అప్పారావు, జిల్లా భూగర్భ జల అధికారి బాలు , భూగర్భ జలబోర్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగను నిర్వహించుకోవాలి






## - పటాన్ చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి

అక్షర విజేత పటాన్చెరువు

హెూలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని గురువారం సాయంత్రం పటాన్ చేరు పోలీస్ స్టేషన్ పరిధిలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.. హెూలీ పండుగను పురస్కరించుకొని సబ్ డివిజన్ ప్రజలకు పోలీసు శాఖ తరపున హెూళి పండగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని ఇదే నెలలో రంజాన్ పండగ ఉపవాసాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, మసీద్ ల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తామని డిఎస్పి రవీందర్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం నేరమని పేర్కొన్నారు. సబ్ డివిజన్ ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతి ని



తెలియజేయాలని సూచించారు., ఈ కార్యక్రమంలో పటాన్చెరు సీఐ వినాయక రెడ్డి, అమీన్పూర్ సిఐ నరేష్,బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి, ఎస్సైలు భానూర్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్ రెడ్డి, జిన్నారం ఎస్సై నాగలక్ష్మి, హత్నూర ఎస్సై సుభాష్ సిబ్బంది ముస్లిం సోదరులు పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి మేధలో ఘనంగా హెూలీ వేడుకలు





## -ఆటపాటలతో విద్యార్థుల సందడి

అక్షర విజేత, తాండూరు

హెూలీ సంబురాలు తాండూరు పట్టణం శివాజీచౌక్ లోని శ్రీ సాయి మేధ విద్యాలయంలో అంబరాన్నంటాయి. గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల ప్రాంగణంలో చిన్నా పెద్ద తేడా లేకుండా హెూలి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. రంగులు పూసుకొని కేరింతలు కొట్టారు. విద్యార్థులు డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా గడిపారు. కరస్పాండెంట్ పెరుమళ్ల వెంకట్ రెడ్డి హెూలీ సంబురాల్లో పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో ఉత్సాహం నింపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు రంగులు పూసి శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హెూలీ పండుగలోని రంగుల వలే విద్యార్థులు, ఉపాధ్యాయులు



ఆనందోత్సవంతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వందేళ్ల ప్రజా పోరాటాల చరిత్ర సిపిఐ సొంతం.

## - సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

భారతదేశంలో వందేళ్ళ ప్రజా పోరాటాల చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు అన్నారు. మార్చి 23న జిల్లా కేంద్రంలో సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సమావేశంలో మాట్లాడారు. ముందుగా శతజయంతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభలో సిపిఐ పక్ష నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగాపాల్గొంటారన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భవించిందన్నారు. సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన తొలి పార్టీ సిపిఐ అన్నారు. బిజెపి పూర్వరూపం జనసంఘ్ అన్నారు. అనేక రూపాలు మార్చుకొనినేడు బిజెపిగా మారిందన్నారు. 1885లో జాతీయ కాంగ్రెస్ గా అవతరించిన కాంగ్రెస్ అనేక రూపాలు మార్చుకొని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అయిందన్నారు. సిపిఐ ఆవిర్భావం నుంచి నేటి వరకు అదే పేరుతో కొనసాగుతోందన్నారు. స్వాతంత్ర పోరాటంలోకమ్యూనిస్టు యోధులు ప్రాణత్యాలు చేశారన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ కోసం పోరాడింది అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు యోధులు అమరులయ్యారన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర దేశంలో ఏ పార్టీకి లేదన్నారు. 1952 లో జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి నెహ్రూ కంటే అధిక మెజార్టీతో ఎంపీగా గెల్పొందారున్నారు. ఆనాటి పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించింది కూడా రావి నారాయణరెడ్డి అని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంతో సంబంధం లేకుండా తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సిపిఐ పోరాటాలు కొనసాగిస్తూనే ఉందన్నారు. ఘన చరిత్ర గల సిపిఐ శతజయంతి ఉత్సవాలు వనపర్తి జిల్లా కేంద్రంలో మార్చి 23న భగత్ సింగ్ జయంతి రోజు జరుపుకోవటం గర్వకారణం అన్నారు. పట్టణంలో భారీ ర్యాలీ, దాచే లక్ష్మయ్య ఫంక్షన్




హాల్ లో గొప్ప సభ జరుగుతుందని జిల్లా నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సిపిఐ పోరాట ఉద్యమ స్ఫూర్తిని చాటాలన్నారు.సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, ఎత్తం మహేష్ , విష్ణు, ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో..

అక్షరవిజేత దేవరకొండ ప్రతినిధి

లైన్స్ క్లబ్ ఆప్ ఫాస్ట్ ప్రెసిడెంట్ గాజుల ఉషారాణి పుట్టినరోజు సందర్భంగా చిట్టెమ్మ అనే ఒక పేద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నర్ విజిట్ లో గవర్నర్ చేతుల మీదుగా అలాగే తన చేతుల మీదుగా ఒక పేద మహిళలకు కుట్టు మిషన్ ఇయ్యడం తన జీవనోపాధికి సహకరించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహస్ర అధ్యక్షురాలు శివపార్వతి, సెక్రటరీ అలివేలు మంగ, ట్రెజరర్ మిరియాల మధుబాల, జెడ్ సి వరం బిక్షమయ్య, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, చార్టెడ్ ప్రెసిడెంట్ పూర్ణ శైలజ, డిసి చెరుపల్లి జయలక్ష్మి, లయన్ రేఖా రెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ వనం యాదమ్మ, లయన్ కావ్య తదితర లయన్ పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ.

## -అడాల గణేష్ 50వేల సొంత డబ్బులతో మంగమ్మ విగ్రహాన్ని అందజేత.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై మల్లమాంబ విగ్రహావిష్కరణ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం చెరువు కట్టపైన కుమ్మరుల దైవమైన కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా గురువారం గురువారం మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు కొండాపురం శ్రవణ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి కుమ్మరులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొల్లమాంబ విగ్రహ దాత ఆడాల గణేష్ విగ్రహాన్ని 50 వేల రూపాయలు పెట్టి తన స్వంత డబ్బులతో ఇప్పించడం జరిగింది. సందర్భంగా అడాల గణేష్ మాట్లాడుతూ మొదటినుంచి అనుకున్న విధంగా ఇబ్రహీంపట్నం కుమ్మర సంఘం నాయకులు ముందుండి ఎంతో కష్టపడి ఈ విగ్రహాలు ఆవిష్కరణకు కృషి చేశారని ఇలానే ఇకపై కూడా కలిసి గట్టిగా పనిచేసి కుమ్మర సంఘ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. అనంతరం కుమ్మర సంఘ డాక్టర్ల కట్ట మైసమ్మ వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎరిగి చెట్టి వీరయ్య, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు, ఇతర కుమ్మర సంఘ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా యశ్వంత్ కొత్తకుర్మ.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ బుధవారం రిలీస్ చేసిన పకటనలో రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన కొత్త కుర్మ యశ్వంత్ ని యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త కుర్మ యశ్వంత్ మాట్లాడుతూ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లవారు, ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి జీల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి నా పై నమ్మకంతో నన్ను యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్టంలో యువత ఎదురుకొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు చేరేవిధంగా పని చేస్తానని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలన ఏర్పడి 14 నెలల్లోనే సుమారుగా 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది అన్నారు. నాకు ఈ బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి మరొక్కసారి ధన్యవాదములు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా పని చేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు.

# జయపురం ప్రాథమికోన్నత పాఠశాల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




అక్షర విజేత నర్సింహులపేట

మండలంలోని జయపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు, విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తూ అమితానందం,పొందారు. ప్రధానోపాధ్యాయులుగా జే. హేమ, ఎం ఈ ఓ, ఎం. నందిని, డీ.ఈ.ఓ, జి హేమంత్ ఒక్కరోజు విధులు నిర్వహించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి వెంకటయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు లక్ష్యం ఉండగానే సరిపోదని దాన్ని సాధించే లక్షణం ఉండాలని, పట్టుదలతో చదవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది ,విద్యార్థులు లక్ష్యసాధనలో తాము ఎంచుకున్న ఉద్యోగం కొరకు బాగా కష్టపడి చదవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ జి .శోభ సీనియర్ సిటిజన్ ఏం చెన్నారెడ్డి ,కొమ్ములవంచ ప్రధాన ఉపాధ్యాయులు నిరంజన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు వెంకన్న ,రామస్వామి .సంధ్యా నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు....

## సంక్రమిత, అసంక్రమిత వ్యాధులను నిర్మూలిద్దాం..

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి జిల్లా జిల్లాలో సంక్రమిత, అసంక్రమిత వ్యాధులను నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులను ఆదేశించారు.క్షయ వ్యాధి, మధుమేహం, వేసవి కాలంలో వచ్చే వడదెబ్బలను అరికట్టేందుకు వైద్య శాఖ ద్వారా చేపడుతున్న చర్యల పై గురువారం కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు.మిషన్ మధుమేహ ద్వారా జిల్లాలోని 40 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మధుమేహం వ్యాధిని ముందుగానే గుర్తించి వ్యాధి నివారణకు అవగాహన, మందులు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాలో 40 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరికీ నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు ఇప్పటి వరకు దాదాపు 70 శాతం పూర్తి అయ్యిందని మిగిలినవి మార్చి 25 లోపు పూర్తి చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు.జిల్లాలో మధుమేహం బారిన పడకుండా ఉండటానికి, వచ్చినవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లలో మార్పులు, వ్యాయామం పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే కాకుండా గోడపత్రికలు చేయించి ప్రచారం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అనుమానిత లక్షణాలు ఉన్న క్షయవ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించే ప్రక్రియ వందశాతం పూర్తి చేయాలని ఏ ఒక్క అనుమానితున్ని వదిలిపెట్టవద్దని కలక్టర్ ఆదేశించారు. దాదాపు 99 శాతం ప్రక్రియ పూర్తి అయ్యిందని మిగిలిన ఒక్క శాతం సైతం త్వరలో పూర్తి చేస్తామని ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి తెలిపారు. క్షయవ్యాధి నిర్ధారణకు గల్లా పరీక్షతో పాటు ఎక్సరే తీసి క్షయవ్యాధి నిర్ధారణ పకడ్బందీగా చేయాలని సూచించారు.వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా అవగాహనతో పాటు అవసరమైన మందులు అన్ని ప్రాథమిక కేంద్రాల్లో సిద్ధంగా ఉంచుకోవాలని కలక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధిహామీ లో పనిచేసే వారికి ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎవరైనా వడదెబ్బకు గురి అయితే సెలైన్, అవసరమైన మందులు ఇచ్చి పూర్తిస్థాయి వైద్యం అందించే విధంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వడదెబ్బ బారిన పడకుండా తగిన సలహాలు సూచనలు ప్రచారం చేయాలని సూచించారు.జిల్లా వైద్య అధికారి డా. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు. డా. పరిమళ, బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో



**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

దేవరకొండ స్థానిక గ్రంథాలయంలో చాటర్ నైట్ సహస్ర క్లబ్ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నర్ లయన్ పి ఎం జె ఎఫ్ యారాల ప్రభాకర్ రెడ్డి చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సహస్ర క్లబ్ 6,500 మందికి సేవ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది అని ఈ సంవత్సరం రిపోర్టు ప్లస్ లో ఉంది అని వారు తెలిపారు. సహస్ర సభ్యులందరూ కూడా ముందంజలో సేవా కార్యక్రమాల్లో ఉన్నారు అని వారు కొనియాడారు ఇదే విధంగా వారు ముందుకి తీసుకువెళ్లాలని మెంబర్షిప్ గ్రోత్ పెంచాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సహస్ర క్లబ్ అధ్యక్షురాలు సిరందాసు శివపార్వతి, గవర్నర్కు శాలువాతో సత్కరించడం జరిగినది. అధ్యక్షురాలు ఎజెండా ఈ సంవత్సరం వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయాలని వారు కోరగానే లయన్ మదన్మోహన్ రేపాల 5000 రూపాయలు స్పాన్సర్ చేశారు అదేవిధంగా డాక్టర్ వసుంధర దేవి 5000 రూపాయలు స్పాన్సర్ చేశారు వారి సహృదయానికి అధ్యక్షురాలు కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం సహస్రకుల అధ్యక్షురాలు చార్టెడ్ మెంబర్స్ని పున్న శైలజ, పగిడిమర్రి రాధా రాణి, చెరుపల్లి జయలక్ష్మి, గాజుల ఉషారాణి, వనం యాదమ్మ, సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు పి ఎం జె ఎఫ్ లయన్ యారాల ప్రభాకర్ రెడ్డి, లయన్ ఆది రెడ్డి, జెడ్ సి వనం బిక్షమయ్య, మదన్మోహన్ రేపాల, వారి సతీమణి కోడె సతీష్ కుమార్, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, ఆర్ సి ప్రదీప్ కుమార్, సహస్ర క్లబ్ అధ్యక్షురాలు శివపార్వతి, చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ, డిసి రాధా రాణి, డిసి చెరుపల్లి జయలక్ష్మి, సెక్రటరీ అలివేలు మంగ, ట్రెజరర్ మిరియాల మధుబాల, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ మనం యాదమ్మ, లయన్ రేఖ రెడ్డి, లయన్ కావ్య, లైబ్రరీ స్టూడెంట్స్ మేనేజ్మెంట్ శారద తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రజా పోరాటాలను అడ్డుకోలేరు..

### -నెమ్మాది వేంకటేశ్వర్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతూ వ్యతిరేక విధానాలకు నిరసనగా చలో అసెంబ్లీ వెళుతున్నారని సిపిఎం నాయకులను ముందస్తూ అరెస్టు చేయటం తో ప్రజా ఉద్యమాలను ఆపలేరని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని విమర్శించారు..గురువారం నాడు పెన్ పహాడ్ పోలిసులు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ను చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్నారని ముందస్తు అరెస్టు భక్తాల్లపురం లో చేశారు..ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పాలన చేస్తున్నారని ఆయన అన్నారు..రైతాంగ చేసినా సుదీర్ఘ పోరటం తో మోది ప్రభుత్వం దిగి వచ్చి చట్టాలను వెనుకకు తీసుకుంటున్నామని చెప్పి తిరిగి తెరచాటున చట్టాలు అమలు కొరకు ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి విషయం లో సరైన పద్ధతి లేకుండా పాలన చేస్తున్నారని నెమ్మాది ధ్వజమెత్తారు.సూర్యాపేట జిల్లా లో శ్రీరామ్ సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న గ్రామాలకు వారభంధి పద్ధతిలో నీటి విడుదల చేయక పోవడం లో వేలాది ఎకరాల్లో వరి పంట నిలువునా ఎండి పోయిందని దీంతో కొట్లా రూపాయలు రైతాంగం తీవ్రంగా నష్ట పోయారని నెమ్మాది విమర్శించారు...రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమశ్యాలపై దశల వారీగా పోరాటాలకు సిద్ధం అవుతోందనీ ఆయన అన్నారు..ఈ అరెస్టులో సిపిఎం నాయకులు ఇరుగు రమేష్, నెమ్మాది పిరయ్య, గోపాల్ దాస్ శ్రీరాములు, వెంకన్న ఉన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని

# మార్చి 26న చలో ఢిల్లీ ధూంధాం కు కదలి రండి







### -డా జేరిపోతుల పరశురామ్, కన్వీనర్.

**అక్షర విజేత ఖమ్మం:**


రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా బి ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని మార్చి 26న ఢిల్లీలో వందలాది కళాకారులచే " ధూం దాం " నిర్వహిస్తున్నాం ఈ న్యాయమైన డిమాడ్ లక్ష్యాసదానకై సంపూర్ణ మద్దతూ ఇస్తూ యొక్క కార్యక్రమానికి రాజ్యసభ, పార్లమెంటు సభ్యులు రాజకీయ పార్టీల అధ్యక్షులు పాల్గొంటున్నారు కనుక ప్రజలు ప్రజాస్వమిక వాదులు కవులు కళాకారులు పాల్గొనాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ పిలుపు నిచ్చారు కరెన్సీ నోట్లపై చలో ఢిల్లీ పోస్టర్ ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరణ చేసి ఈసందర్బంగా డా జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా డా జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు "రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1927 ఏర్పడిన సైమన్ కమిషన్ ఇది వాస్తవాన్ని గ్రహించి 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది అంటే అది అంబేద్కర్ కృషి వల్ల నాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదు ఆ మహనీయుని ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించడం లేదు అంటే ఆయన విస్మరించడమే చరిత్రను వక్రీకరించడమే అవుతుంది వారి యొక్క త్యాగాలను వారి చరిత్రను కనుమరుగు చేస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేస్తున్న పాలకులు అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం చింత సిద్ధి ఉన్న కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మార్చి 10 నుండి జరుగు పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో మాట్లాడాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవ ప్రజాసంఘాల రాష్ట్ర కో ఆర్డినేటర్ పాలకుర్తి కృష్ణ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్రునాయకక్,కంబంపాటి రాజారత్నం, నారపోగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కన్నెగంటి 'భుజం మీద భూమి' పుస్తకావిష్కరణ

**అక్షర విజేత ఖమ్మం:**

ప్రముఖ కవి, వాగ్గేయ కారుడు, పాఠ్య పుస్తక రచయిత, ప్రధానోపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య కలం నుండి జాలువారిన 'భుజం మీద భూమి' కవితా సంపుటిని ఈ నెల 16న ఆవిష్కరించనున్నట్లు జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష కార్యదర్శులు మువ్వా శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని న్యూవిజన్ కాలేజీలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరుగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ విపుర్శకులు జి.లక్ష్మీనర్సయ్య, జిహెచ్ఎంఏ జిల్లా అధ్యక్షులు ఆర్.వీరాస్వామి, జిల్లా విద్యాశాఖాధికారి ఇ.సోమశేఖరశర్మ హాజరై ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ విమర్శకులు సైదులు ఐనాల సమీక్షించనున్నట్లు తెలిపారు.

ఇంకా ఈ కార్యక్రమానికి రచయిత్రి పురిమళ్ల సునంద, కవులు రౌతు రవి, వ్నేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, పోతగాని సత్యనారాయణ, యనగందుల దేవయ్య, నామా పురుషోత్తం, అమృతవర్షిణి జయరాజు, టిడబ్ల్యూఆర్ఎస్ లెక్చరర్ ఎస్.రవికుమార్, సిపిఎం నాయకులు సిహెచ్ చలపతిరావు, టిజిఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, కన్నెగంటి అరుణకుమారి, ఎంఇఎఫ్ సీనియర్ నాయకులు గుండెపాక నర్సయ్య, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు




వై.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, కోండ్రు బ్రహ్మం తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.



జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు, సాహిత్యాభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# యదేచ్చగా అక్రమ నిర్మాణాలు,లెక్టర్ ఆదేశాలు భేఖతార్.

### -ప్రజావాణి దరఖాస్తులపై స్పందించని కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు.

### -అక్రమ లే అవుట్ ల పై కొరవడిన పర్యవేక్షణలి

### -ప్రభుత్వ ఆదాయానికి గండి

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి జిల్లా కేంద్రంలో అక్రమ లే అవుట్ ల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన. అధికారులు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్ముకయ్యారని అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. డిసెంబర్లో కలెక్టర్ ప్రజావాణి లో డి విష్ణువర్ధన్ %ం/శీ% రాములు దరఖాస్తు చేశారు. అప్పటినుండి నేటివరకు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సర్వేనెంబర్ 652 విస్తీర్ణం రెండు ఎకరాల 24 గంటలు గల భూమికి సంబంధించి యాజమాన్యపు హక్కుల వివాదం వనపర్తి కలెక్టరెట్ లో పెండింగ్ లో ఉంది. సర్వేనెంబర్ 652 విస్తీర్ణం 2-24 గుంటల భూమికి సంబంధించి లేఅవుట్ అప్రూవల్ పర్మిషన్ లేదని సంబంధింత మున్సిపల్ అధికారులు 10-01-2025 ఎండార్స్మెంట్ లెటర్ ఇచ్చారు. కానీ పై తెలిపిన సర్వే నెంబర్ గల భూమిలో యదేచ్చగా అక్రమ నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్న అధికారులకు పట్టడం లేదు. అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు పలు వినతి పత్రాలు ఇచ్చిన ఎలాంటి చలనం లేదనీ బాధితుడు విష్ణువర్ధన్ అసహనం వ్యక్తంచేశారు. దరఖాస్తు ఇచ్చి రెండు మాసాలకు పైగా గడుస్తున్న అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకుపోవడం వెనక పలు రకాల అనుమానాలను వ్యక్తం అవుతున్నాయి. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా, లేఅవుట్ అప్రూవల్ లేకున్నా



యదేచగా నిర్మాణాలు కొనసాగుతుండడం వెనక లంచావతారం ఎత్తిన అధికారులు ఎవరో ఉన్నతాధికారులు గుర్తించాల్సిన అవసరం ఉంది. గత కొంతకాలంగా ప్రజావాణిలో అక్రమ లే అవూట్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడంతో, జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు అక్రమ లేఅవుట్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ నేటి వరకు అక్రమ లే అవుట్ లపై ఏలాంటి చర్యలు తీసుకుపోగా ఇచ్చిన దరఖాస్తులు మా దగ్గర (ఆఫీసులో) లేవని సమాధానం ఇస్తున్నారు. దరఖాస్తు ఇచ్చి నెలలు గడుస్తున్న సమస్యపై మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు కలెక్టర్ ఆదేశాలను పక్కన పెట్టారు. ఇదేమని కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నించగా... మాకు వేరే పనులు ఉన్నాయని, ఎక్కడ ఫిర్యాదు చేసుకుంటావో చేసుకో పో అని నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా వెలసిన అక్రమ లేవూట్లను, అక్రమంగా వెలుస్తున్న నిర్మాణాలపై కలెక్టర్ కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ముందస్తు హెూలీ వేడుకలు

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలం ముత్యంపేట అంగన్వాడి కేంద్రం 3 వ సెంటర్లో మరియు ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు హెూలీ వేడుకలు నిర్వహించార. ప్రధానోపాధ్యాయుడు రాజు,కిషోర్ అంగన్వాడి టీచర్ శోభ రాణి,జల తదితరులు పిల్లలు పాల్గొన్నారు.










## అంబులెన్స్ అందించిన ఆర్.ఐ.ఎన్.ఎల్. కు ప్రత్యేక అభినందనలు..





### -అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:**

మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు సత్వరం అందించేందుకు అంబులెన్స్ అందించిన ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ ప్రాంగణంలో ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థ అందించిన అంబులెన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కామేపల్లి / కారేపల్లి మండలంలోని గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను సత్వరం అందించేందుకు ఉపయోగపడే విధంగా ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ క్రింద అంబులెన్స్ అందించడం చాలా సంతోషకరమని అన్నారు. ఆర్.ఐ.ఎన్.ఎల్. మాధారం డోలమైట్ మైన్ డీజీఎం, ఇంచార్జ్ మైన్స్ బి.యు.వి.ఎన్. రాజు మాట్లాడుతూ, ఆర్ఐఎన్ఎల్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్), కార్పొరేట్ ఎన్విబిలిటీ ద్వారా సమాజంలోని పేదలకు, వెనుకబడిన వారికి సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కళావతి బాయి, ఆర్. ఐ. ఎన్.ఎల్. - హెచ్.ఆర్.సీనియర్ మేనేజర్ పి. చిట్టి రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బర్జెట్ సమావేశాల్లో ఆశా లకు కనీస వేతనం

## 18 వేలు ప్రకటించాలి లేకపోతే సమ్మె తప్పదు

### -ఆశా యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా ఉపాధ్యాక్షులు గుండెబోయిన రవిగౌడ్..

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు : క్షేత్రస్థాయిలో గ్రామాల్లో అందరికీ అన్ని రకాల ఆరోగ్య సేవలు అందించేఆశా లకు తక్షణమే ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం 18000 ఫిక్స్ వేతనం ప్రకటించాలని రాజేందర్. రవిగౌడ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈరోజు ములుగు జిల్లా కమిటీ సమావేశం సిఐటియు ఆఫీసులో కవిత అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అన్నమాట ప్రకారం ఈ బడ్జెట్ సమావేశాల్లో 18000 ఫిక్స్ వేతనం ప్రకటించి అమలు చేయాలని అన్నారు. %ూఅ% టార్గెట్తో ఆశాలను మానసిక ఇబ్బందుల గురి చేస్తున్నార న్నారని .తక్షణమే ఏ న్ సి, టార్గెట్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసిన ఆశా లకు ఏఎన్ఎం పోస్టుల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆశా కుటుంబ సభ్యులందరికీ హెల్త్ కార్డు జారీ చేయాలన్నారు. ప్రమాద బీమా మట్టి ఖర్చులకోసం నిధులు కేటాయించాలని అన్నారు. గత ప్రభుత్వంలో




పెండింగ్లో ఉన్న ఆరు నెలల పిఆర్సి బకాయిలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. వివిధ సర్వేలకు ఇవ్వాలిసిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు. అర్హులైన ఇల్లు లేని ఆశా లకు ఇందిరమ్మ ఇండ్ల ను తక్షణమే మంజూరు చేయాలన్నారు. టీబీ కప్స్ ఆశా లతో తెప్పించకూడదని హెల్త్ కమిషనర్ ఆదేశించిన కూడ వైద్య సిబ్బంది ఆశా లను కప్స్ తేవాలని ఇబ్బంది పెడుతు న్నారని ఆన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం కనీస వేతన అమలు చేయకపోతే మరో 106 రోజుల సమ్మె తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు నీలాదేవి, చుంచు మంజుల,మాధవి, శ్రావ్య, రమాదేవి, సుధారాణి, శోభ, కవిత,ఆదిలక్ష్మి, మరియమ్మ తోపాటు, 30 మంది ఆశా కార్మికులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా

## నేషనల్ లెవెల్ కల్చరల్ ఫెస్ట్ "సిద్ధార్థ ఉత్సవ్ 2025".







### -కల్చరల్ ఆక్టివిటీస్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమానాలు.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఘనంగా నేషనల్ లెవెల్ కల్చరల్ ఫెస్ట్ "సిద్ధార్థ ఉత్సవ్ 2025" కల్చరల్ ఫెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ జి.నాగయ్య హాజరయ్యారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు వారి యొక్క కళలను ప్రదర్శించారు. మెహందీ కాంపిటీషన్, రంగోలి కాంపిటీషన్, సోలో డాన్స్, గ్రూప్ డాన్స్, ఫాన్సీ డ్రెస్ లలో వారి ప్రతిభా పాట వాళ్లను ప్రదర్శించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కల్చర్ ఆక్టివిటీస్, భారతదేశ సంప్రదాయ కలలను, ఆచారాలు పాటించడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కమిటీలు ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్, డైరెక్టర్ భగత్, ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్బారావు, హెచ్వోడీలు అధ్యాపకులు కన్వీనర్స్ ప్రొఫెసర్ రఘు, ప్రొఫెసర్ కీర్తివర్ధన్, ప్రొఫెసర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గం ప్రజలందరికీ హృదయ పూర్వక హెూలీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్...

**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**



రైతులు పచ్చటి పొలాలకు, అందమైన జీవనానికి ప్రతీక అయిన హెూలీ పండుగను పురస్కరించుకుని. ఈ రంగుల పండుగ మన జీవితాల్లో ఆనందాన్ని, ఐక్యతను, ప్రేమను నింపాలని కోరుకుంటున్నాను. సత్సంగతి, శుభాభివృద్ధి మరియు సంతోషంతో మీరు మీ లక్ష్యాలతో మరొక మెట్టు ఉన్నతంగా ఎదగాలని ఆశిస్తున్నాను. సంక్షేమం, అభివృద్ధి మరియు ప్రజాసేవకు నిత్యం అంకితమై ఉన్న నాకు, మీ అందరి మద్దతు, ఆశీస్సులు ఎప్పుడూ అందించాలని కోరుకుంటూ, మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు మరోసారి హెూలీ పండుగ శుభాకాంక్షల.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఉన్న ఈవీఎం గోదాములను గురువారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, ఎన్నికల సంఘానికి సమగ్ర నివేదికను పంపిస్తున్నామని తెలిపారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వ హిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవిఎం గదులను, అక్కడ భద్రత ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో కలసి పర్య వేక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ భాస్కర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



## 'హెూలీ'సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటి పోలీస్ యాక్ట్ ఆంక్షలు

### -పోలీస్ కమిషనర్, ఖమ్మం



**అక్షర విజేత ఖమ్మం టౌన్ :**

హెూలీ 'సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. హెూలీ పండుగ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని..రోడ్లపై ట్రాఫిక్కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు.. గుంపులుగా తిరుగుతూ..పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. అదేవిధంగా హెూలీ రోజున ప్రధాన కూడళ్ళతో పాటు సాగర్ కెనాల్ , మున్నేరు , రిజర్వాయర్ల వద్ద పోలీస్ బందోబస్తు, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.

**మద్యం దుకాణాలు, బార్లు బంద్**

హెూలీ పండుగ సందర్భంగా ఈనెల 14 న (శుక్రవారం) మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు. కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు, వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆర్థిక సహాయం అందచేసిన పోలీస్

### -సుర్యాపేట పట్టణ పోలీసుస్టేషన

### -ఇన్స్పెక్టర్ పి.వీరారాఘవులు




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

స్వీపర్ గా పనిచేస్తున్న కనుకు మరియమ్మ లక్ష్మమ్మ

ఉన్న ఏకైక కుమారుడు రమేష్ అనారోగ్యకారణము వలన చనిపోయినాడు. సూర్యాపేట పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.వీరారాఘవులు , సిస్ యం.ఆంజనేయులు , ఈ.సైదులు వి.ప్రవీణ్ యం. యేడుకొండలు, వారి సిబ్బంది అందరూ కలిసి పెద్ద మనసుతో ఆమెకు 42,000/- రూపాయలు ఆర్థిక సహాయము చేయనైనది పోలీస్ బృందం పాల్గొన్నారు

## విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు

### -స్వయం పరిపాలనతో క్రమశిక్షణ బాధ్యతలు అలవర్చుకుంటారు

### -ఎంఈఓ బచ్చలి సత్తయ్య




**అక్షర విజేత కొండపాక**

స్వయం పరిపాలనతో క్రమశిక్షణ, బాధ్యతలు అలవడతాయని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మండలంలోని బొబ్బాయి పల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలో బాధ్యతల విలువను తెలుసుకుంటారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అశ్విని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## హెూలీ శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే,బుయ్యని మనోహర్ రెడ్డి

**అక్షర విజేత, తాండూరు**



హెూలీ పర్వదినం సందర్భంగా తాండూరు నియోజకవర్గం ప్రజలందరికీ తాండూరు ఎమ్మెల్యే, బుయ్యని మనోహర్ రెడ్డి,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన లో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఒకటిగా కలసి జరుపుకునే హెూలీ పండుగలో ఆనందం, ఉత్సాహం వెల్లి విరుస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు ప్రజలందరూ ఐక్యత, సామరస్యం, పరస్పర అభిమానానికి హెూలీ ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ సందర్భంగా పర్యావరణానికి హానికరమైన కెమికల్ రంగులను ఉపయోగించకుండా సహజమైన రంగులతో హెూలీ జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని, ఆకాంక్షిస్తూ మరోసారి హెూలీ పండుగ శుభాకాంక్షలు నామ తెలిపారు.

## గ్రూప్ టు పరీక్షలలో ర్యాంకులు సాధించిన వారిని అభినందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్స్ పరీక్షలలో బాగా చదువుకొని ,తమ తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చి, జిల్లాకు, తమ గ్రామానికి మంచి పేరు తెచ్చిన ఆ నలుగురుని కలెక్టర్ అభినందించారు. అనంతరం కలెక్టర్ వారితో మాట్లాడుతూ మీరు ఎంచుకొనె ఉద్యోగం ప్రజలకు సేవ చేసే విధంగా, మీ ఆశయాలకు అనుగుణంగా ఉండాలని ,మనం ఎక్కడ నుండి వచ్చాం అనికాకుండా, ఏమి చేయాలనుకున్నామనేది ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట జిల్లా పెన్పాడు మండలం మహ్మదాపురం గ్రామం నుండి గ్రూప్ 2 పరీక్షలలో నాలుగో ర్యాంకు సాధించిన శ్రీరామ్ మధు, నూతనకల్ మండలం చిలపకుంట్ల గ్రామం నుండి 63 ర్యాంకు సాధించిన మద్దిడి శ్యాంసుందర్ రెడ్డి, కోదాడ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన 293 ర్యాంకు సాధించిన మాణిక్యం వేణు, మహమ్మదాపురం గ్రామం నుండి 326 ర్యాంకు సాధించిన శ్రీరామ్ నవీన్ లతో వారి భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. తను ఐఏఎస్ కావడానికి కష్టపడ కష్టపడిన తీరును వారికి కలెక్టర్ వివరించారు, మనసుపెట్టి చదివితే ఎదైన సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు .జిల్లాలోని గ్రూప్ టు పరీక్షలలో విజయం సాధించిన ఈ నలుగురు రైతు కుటుంబాలను నుండి రావడం చాలా సంతోషకరంగా ఉందని తమ తల్లిదండ్రుల కోర్కెలను నెరవేర్చిన వారయ్యారని కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు డి ఆర్ డి ఓ వీవి అప్పారావు కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.






## యాతాలకుంట టన్నెల్ వేగంతంగా పూర్తి చేసేందుకు చర్యలు





**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**-మార్చి చివరి వరకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేస్తాం.**

**-యాతాలకుంట టన్నెల్ పనుల పురోగతి పరిశీలించిన మంత్రి తుమ్మల.**

**అక్షర విజేత సత్తుపల్లి :**

యాతాలకుంట టన్నెల్ పనులు వేగంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి, సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లిలోని యాతాలకుంట టన్నెల్ పనులను, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ లతో కలిసి ట్రాక్టర్ స్వయంగా నడుపుకుంటూ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లి నియోజకవర్గానికి మంచి పేరు ఉందని అన్నారు. మన ఖమ్మం జిల్లా తలాపున పారుతున్న గోదావరి నదిని వినియోగించుకోవడం వల్ల మన ప్రాంతానికి కరువు శాశ్వతంగా దూరమవుతుందని అన్నారు.గతంలో దుమ్ముగూడెం మొదలు పెట్టినా, వైయస్సార్ హయాంలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రతిపాదన తెచ్చిన, శ్రీరాముని దయతో నేడు సీతారామ ప్రాజెక్టు నిర్మాణం జరుపుకుంటున్న గోదావరి నీటి కోసమేనని, ఈ ప్రాజెక్టులో పాలుపంచుకునే అవకాశం లభించిందని అన్నారు. గిరిజన ప్రాంతాలకు పూర్తిస్థాయిలో రోడ్డు సౌకర్యం కల్పించామని అన్నారు. రైతులు లాభసాటి పంట పండించుకునే దిశగా అవసరమైన సాగు నీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు తమ సమస్యల్ని స్థానిక అధికారుల దృష్టికి తీసుకుని రావాలని, పేపర్ లోలో వచ్చే వార్తలను ఎప్పటికప్పుడు స్పందించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు.ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు. ప్రజలు మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. రైతు రుణమాఫీ క్రింద ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు చేసిందని, రైతు భరోసా నిధులను మార్చి చివరి నాటికి ఎకరానికి 6000 రూపాయల విడుదల చేస్తామని అన్నారు. పెండింగ్ సన్న రకం ధాన్యం బోనస్ డబ్బు త్వరలో జమ చేస్తామని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారి పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని, విజయవాడ జగదల్పూర్ రహదారి పూర్తి చేశామని, కొత్తగూడెం నుంచి హైదరాబాద్ రహదారి పనులు జరుగుతున్నాయని, సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు పనులు పూర్తి చేశామని, ఖమ్మం నుంచి దేవరపల్లి రాజమండ్రి పనులు ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని అన్నారు. ప్రస్తుతం తన ప్రథమ కర్తవ్యం సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడమేనని మంత్రి అన్నారు. కొత్తగూడెంలోని జూలురుపాడు టన్నెల్, భూ సేకరణ పూర్తి చేసుకుంటే పాలేరుకు నీళ్ళు చేరుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి యాతాలకుంట టన్నెల్ పూర్తయితే లంక సాగర్ కు నీళ్ల వెళ్తాయని, సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం , అశ్వరావు పేట వైపు మొత్తం మూడు లక్షల ఎకరాల వరకు ఆయకట్టు లభిస్తుందని అన్నారు.యాతాలకుంట పనులు వేగవంతం చేయడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. సంవత్సరం కాలంలో యాతాలకుంట టన్నెల్, సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేసి అదనపు ఆయకట్టు సాగు అవుతుందని అన్నారు. గోదావరి జలాలు వస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు.భవిష్యత్తులో నీటికి కొరత ఉండని కారణంగా రైతులంతా హార్టికల్చర్ వైపు మారాలని, భవిష్యత్తులో వ్యవసాయానికి మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు. రైతులు లాభసాటి పంటలు పండించాలని మంత్రి తెలిపారు. బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ లింక్ కెనాల్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించామని, అదే సమయంలో కెనాల్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందజేశామని అన్నారు. మిర్చి పంట ధర లేని కారణంగా రైతులు నష్టపోతుంటే మార్కెట్లో వ్యాపారులతో చర్చించి ధరను 500 రూపాయల వరకు పెంచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎక్కడ పంట ఎండిపోయే పరిస్థితిలో లేదని అన్నారు. సత్తుపల్లి ట్రంక్ కెనాల్ భూసేకరణ కూడా త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.రైతు అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల బలంగా విశ్వసిస్తారని కలెక్టర్ తెలిపారు. రైతు వేదికల ద్వారా ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో కొత్తగా 5700 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రారంభించామని అన్నారు.కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూలి గోదావరి నదిపై భారీ లిఫ్ట్, కెనాల్, టన్నెల్స్ నిర్మించి కష్టపడి రైతులకు సాగునీరు ప్రభుత్వం తీసుకొని వస్తుందని, ఈ నీటిని సంప్రదాయ పంటలకు కాకుండా ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్లు వంటి లాభసాటి పంటల సాగుకు ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఆయిల్ పామ్ పంటకు భారీగా సబ్సిడీ వస్తుందని అన్నారు. అశ్వారావుపేట దగ్గర ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని, రైతులు రాజులాగా బ్రతుకువచ్చని అన్నారు. గతంలో ప్రజలు రైస్ తక్కువ తినేవారు కాబట్టి ఆరోగ్యంతో జీవించారని అన్నారు. రైతులు చిన్న అడుగు ముందు వేస్తే చాలా లాభాలు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాస చారి, ఎస్డీసి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





## జన్మదిన సందర్భంగా అన్నదానం అభినందనీయం





**-ట్రాన్స్ జెండర్ అధ్యక్షురాలు బానోతు శ్రీలేఖ నాయక్**

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా ట్రాన్స్ జెండర్ అధ్యక్షురాలు బానోతు శ్రీలేఖ నాయక్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం పట్టణంలో అన్నదాన కార్యక్రమం చేపట్టి వృద్ధాశ్రమంలో పాలు పండ్లు పంచినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానముల కన్నా అన్నదానం మహా గొప్పదని నా జన్మదిన సందర్భంగా అనాధాశ్రమంలో పట్టణంలో ప్రజలకు అన్నదానం చేయడం చాలా అదృష్ట ఫలమని ఆమె దీంతోపాటు రేపు తెలంగాణ సంస్కృతి హెూలీ పండుగ ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని అన్నారు

సూర్యాపేట్ కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ కింద భారీగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో రవళి, శశి , నైని, నర్మద, సంధ్య , వెంకన్న, కిట్టు, రామకృష్ణ, దండు మధు, పాల్గొని అభినందన తదితరులు పాల్గొన్నారు...